Andhra Jyothy Dt 28/03/23

# ఎయిర్‌పోర్టు మెట్రోకు భూసామర్థ్య పరీక్షలు



భూసామర్థ్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

హైదరాబాద్ సిటీ, మార్చి 27(ఆంధ్రజ్యోతి): శంషాబాద్ ఎయిర్‌పోర్టు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో మూడు దఫాలుగా సర్వే చేపట్టిన హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో లిమిటెడ్(హెచ్ఏఎంఎల్) అధికారులు సోమవారం భూసామర్థ్య పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ ఎయిర్‌పోర్టు మెట్రో ప్రాజెక్టు కోసం అలైన్‌మెంట్ స్థిరీకరణ, పెగ్ మార్కింగ్ పనులు ఇప్పటికే పూర్తయినట్లు చెప్పారు. ఐకియా జంక్షన్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు ఏర్పాటు చేయనున్న 100 మెట్రో పిల్లర్లను నమూనాగా తీసుకుని భూసామర్థ్య పరీక్షలను చేపడుతున్నామన్నారు. ఈ పరీక్షలను రెండు నెలల్లోగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని, మెట్రో స్తంభాల నిర్మాణాలను ప్రతిపాదించిన ప్రతి చోటా భూమి ఉపరితలం నుంచి సుమారు 40 అడుగుల లోతు వరకు తవ్వకాలు ఉంటాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ ఆనంద్‌మోహన్, సూపరింటెండెంట్ ఇంజనీర్ సాయపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.